ప్రజాశక్తి
గురువారం 29 మే 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

గోప్యంగా ఆస్తుల రీ సర్వే!



- అదనపు పన్నులకు విఎంసి సన్నద్ధం
- అక్రమ నిర్మాణాల పేరుతో వంద శాతం జరిమానా విధింపునకు రంగం సిద్ధం
- రూ.40 కోట్లు రాబట్టడమే లక్ష్యంగా కసరత్తు

ప్రజాశక్తి - విజయవాడ

ఆస్తుల రీ సర్వే పేరుతో నగర ప్రజలపై అదనపు పన్నుల భారాలు మోపేందుకు విజయవాడ నగర పాలక సంస్థ సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియపై రెవెన్యూ విభాగం అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. కాల్వగట్లు, రైల్వేట్రాక్, డ్రైనేజీల పక్కన ఐదు పది గజాల స్థలంలో చిన్నపాటి గుడిసెలు, ఇళ్లు కట్టుకున్న పేదల దగ్గర నుండి కొండలపై నిర్మించుకున్న గృహాలు, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహాల వరకు ఏ ఒక్క ఇంటినీ వదలకుండా ఇంటి (ఆస్తి) పన్ను పెంచే యోచనలో అధికారులు ఉన్నారు. ఆస్తి పన్ను 20 శాతానికి తగ్గకుండా మళ్లీ పెంపుదలే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర భవనాలను రీ సర్వే చేయాలని ఈనెల 14న రాష్ట్ర మున్సిపల్ శాఖ మెమో విడుదల చేసింది. ఈప్రక్రియను వచ్చే నెల 15తో ముగించాలని సంబంధిత శాఖ మంత్రి నారాయణ ఆదేశించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం రూ. 40 కోట్ల వరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం కూడా హుకం జారీ చేసింది. దీనిలో భాగంగానే విజయవాడ నగర సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పట్టణ ప్రణాళికా విభాగాల అధికారులు మంగళవారం విఎంసి కార్యాలయంలో సమావేశమయ్యారు. మున్సిపల్ శాఖ నుంచి మెమో వచ్చి రెండు వారాలైనా విఎంసి సిబ్బంది వారం రోజుల నుంచి రీ సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిసింది. ఒకేసారి రీ సర్వే ప్రారంభిస్తే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందనే ఆలోచనతో నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలోని ఒక్కో సచివాలయం పరిధిలోనే శాంపిల్‌గా రీ-సర్వేను అత్యంత గోప్యంగా చేస్తున్నారని తెలిసింది. విజయవాడలోని 64 డివిజన్ల పరిధిలో 2,35,357 ఎసెస్‌మెంట్లు (గృహాలు) ఉన్నాయి. వీటిలో నివాసాలు 1.70 లక్షలు, కమర్షియల్ భవనాలు 50 వేలు, ఖాళీలు స్థలాలు మరో 15 వేలు ఉన్నాయి. విజయవాడ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల పరిధిలోని 16 కొండ ప్రాంతాల్లో సుమారు 25 వేల గృహాల వరకు ఉండొచ్చని అంచనా. నగరంలోని రైల్వే ట్రాక్‌లు, కాల్వగట్లు, డ్రైనేజీలు, కృష్ణానది కరకట్ట ప్రాంతాలైన కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వర్‌నగర్ తదితరాలతోపాటు నగర శివారుకాలనీల్లో అసైన్డ్, పోరంబోకు, ఇరిగేషన్, రైల్వే, మున్సిపల్ స్థలాల్లో వేలాది గుడిసెలు, (మిగతా 2లో)

యోగాతో మానసిక ప్రశాంతత 2లో

ఫైనాన్స్ వ్యాపారి ఆత్మహత్య 3లో

విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న ఎండియు ఆపరేటర్లు

ఉద్యోగ భద్రత కల్పించండి...

ఎండియు ఆపరేటర్ల ధర్నాలో నేతల డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ: ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్ (ఎండియు) ఆపరేటర్లు బుధవారం విజయవాడ అలంకార్ థియేటర్ వద్ద ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిఐటియు నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ దాదాపు 20 నెలలు కాలపరిమితి ఉండగానే మొబైల్ డిస్పెన్సిగ్ యూనిట్స్ ఆపరేటర్స్‌ను తీసివేయడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ సరుకులు ఇంటి వద్దనే ప్రజలందరికీ చేరవేశారని, కరోనా కష్టకాలంలో, విజయవాడ వరదలు వచ్చినప్పుడు కిందిస్థాయి ప్రజలకు రేషన్ సరుకులు అందేలా వారి కృషి మరువలేదని అన్నారు. అలాంటిది నేడు రేషన్ మాఫియాను అరికట్టాలనే సాకుతో బకాయిలు చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఎండియు ఆపరేటర్లను తీసివేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆపరేటర్లకు రావాల్సిన డబ్బులు తక్షణమే ఇవ్వాలని, వాహనాల ఇన్సూరెన్స్ బకాయిలు వెంటనే రిలీజ్ చేయాలని, మొబైల్ క్యాంటీన్‌గా ఉన్న రేషన్ వెహికల్స్‌ని గూడ్స్ వెహికల్స్‌గా మార్చి క్లియరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిటీ నాయకులు ఎన్.నాగేశ్వరరావు, బి.లక్ష్మణ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-భవానీపురం

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. 2021లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 39వ డివిజన్ వైసిపి అభ్యర్థిగా గుడివాడ నరేంద్ర రాఘవ విజయం సాధించారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయం సాధించిన అనంతరం ప్రభుత్వంలో భాగమైన బిజెపిలో చేశారు. వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా మంగళవారం విద్యాధరపురంలోని తన కార్యాలయంలో గడ్డి మందు సేవించి తీవ్ర అస్వస్థకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నరేంద్ర భార్య బంధువుల సహాయంతో గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

వైసిపికి ఎదురుదెబ్బ

తండ్రితో కలిసి టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్ పరసా సత్యనారాయణ

తిరువూరు మున్సిపల్ చైర్మన్ పదవి టిడిపికే ?

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపికి మరో ఎదురుదెబ్బ తగిలింది. మంగళవారం ఆపార్టీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ మూడు దుర్గారావు టిడిపిలో చేరగా, బుధవారం 19వ వార్డు కౌన్సిలర్ పరసా సత్యనారాయణ తన తండ్రయిన మాజీ మాజీ సర్పంచ్ బాబూరావుతో కలిసి టిడిపి పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని మహేష్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పు కున్నారు. దీంతో తిరువూరు నగర పంచాయతీ టిడిపి వశం కానుంది. వైసిపికి మొత్తం 17మంది కౌన్సిలర్లు ఉండగా, ఏడుగురు ఆపార్టీని వీడి టిడిపి మద్దతు పలుకుతున్నారు. చైర్మన్ ఎన్నికకు అవసరమైన కోరం కోసం ఎంఎల్‌ఎతో కలిపి 11 మంది సభ్యులు టిడిపివైపు ఉన్నారు. ఈ నేపథ్యంలో జూన్ రెండో తేదీన జరిగే చైర్మన్ ఎన్నికలో తిరువూరు నగర పంచాయతీని టిడిపి దక్కించుకోవడం లాంఛనమేనని చెబుతున్నారు. మిగిలిన 11 మంది వైసిపి కౌన్సిలర్లలో 4, 13, 20వ వార్డుల కౌన్సిలర్లు కూడా టిడిపిలో చేరారని కొంతమంది, లేదు చేరతారని మరికొంతమంది జోరుగా ప్రచారం చేస్తున్నారు. మొత్తం మీద టిడిపికి ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్నప్పటికి వైసిపి సభ్యులను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకొని తిరువూరు పంచాయతీ పీఠాన్ని దక్కించుకోవడం ఇక లాంఛనమేనని భావిస్తున్నారు. మరోవైపు అధికార టిడిపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

నలుగురు చైన్ స్నాచర్లు అరెస్టు

476 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ: వివిధ చైన్ స్నాచింగ్ కేసుల్లో నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు 30 లక్షల విలువైన 476 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ రామ్‌కుమార్ సిబ్బందితో కలిసి ఇబ్రహీంపట్నం తుమ్మలపాలెం బస్టాప్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా పారిపోతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారని, వారి వద్ద నుండి 25 చైన్ స్నాచింగ్ కేసుల్లోని బంగారు ఆభరణాలను, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. నిందితులు నెల్లూరు జిల్లా ఉప్పుటూరు గ్రామానికి చెందిన అచ్చి గిరిబాబు, అచ్చి మహేశ్, ఎన్‌టిఆర్ జిల్లా దొనబండకు చెందిన గాలేటి వెంకట రమణ, కొండపల్లికి చెందిన మొగిలి సంధ్యలుగా గుర్తించారు. ప్రస్తుతం వీరంతా కొండపల్లి, దొనబండ ప్రాంతాల్లో నివశిస్తున్నట్లు తెలిపారు. గిరిబాబు వ్యవసాయ పనులు చేసుకుంటూ (మిగతా 2లో)

చైన్ స్నాచర్ల వివరాలు తెలియజేస్తున్న సిపి రాజశేఖరబాబు

యోగాతో మానసిక ప్రశాంతత : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: మానసిక ప్రశాంతత ద్వారానే ప్రమాద రహిత సురక్షితమైన ప్రయాణం చేయగలుగుతామని, మానసిక ప్రశాంతతను ప్రసాదించే యోగాసనాలకు వాహన చోదకులు కొంత సమయాన్ని కేటాయించాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా బుధవారం విజయవాడలోని బీఆర్‌టిఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన చోదకులకు నిర్వహించిన ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. వాహన చోదకులతో కలిసి కలెక్టర్ యోగాసనాలను అభ్యసించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ముఖ్యంగా వాహన చోదకులకు మానసిక ప్రశాంతత అవసరమని, ఏమాత్రం ఒత్తిడికి లోనైనా ప్రమాదాలు బారినపడే అవకాశాలు ఉంటాయన్నారు. డ్రైవర్లు ప్రతిరోజూ ఎంతో కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించాల్సిన అవసరముందన్నారు. డ్రైవర్లలో అవగాహన కల్పించేందుకు యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో డ్రైవర్లకు యోగాసనాల శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని, తద్వారా ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, వికలాంగులు ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, రవాణాశాఖ కానిస్టేబుళ్ల సంఘం అధ్యక్షులు కె.భద్రాచలం (రాజా), ఆటో యూనియన్ నాయకులు, లారీ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, రవాణాశాఖ అధికారులు, సిబ్బంది, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామతేహి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-విజయవాడ: పొంగే భూగర్భ డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బాలాజీ నగర్, సిమెంట్ గోడౌన్ ప్రాంతం, కృష్ణలంక ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణలంక బాలాజీ నగర్ లో భూగర్భ డ్రైనేజ్ పొంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా, ఆ సమస్యను తీర్చేందుకు చేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ట్రంక్ లైన్ రిపేరు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిమెంట్ గోడౌన్ వద్ద అమత 2.0 పథకం ద్వారా 2.8 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

రహదారుల వెంబడి ఆక్రమణల జోరు

ప్రజాశక్తి-గన్నవరం: గతంలో ఎప్పుడూ చూడని విధంగా గన్నవరం నియోజకవర్గంలో ప్రధాన రహదారుల ప్రక్కన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారు. గన్నవరం కొనై చెరువు వద్ద, దావాజీగూడెం రోడ్, బుద్ధవరం రోడ్డు, ఆక్రమణలు పెరిగాయి. గన్నవరం నియోజకవర్గానికి గన్నవరం గ్రామ పంచాయతీ కేంద్ర బిందువైన కేసరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అధిక వనరులు కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వ భూములను కాపాడలేకపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవ తీసుకొని గతం లో గాంధీ బొమ్మ సెంటర్ లో చేపట్టిన విధంగానే మిగతా రోడ్లలో కూడా చేపట్టాలని కొంతమంది కోరుతున్నారు. గతంలో దళితవాడ కాలనీ వయా మర్లపాలెం గ్రామానికి ఆర్‌టిసి బస్సు నడిచేది, గాంధీభోమ్మ సెంటర్ లో ఎంత వెడల్పు కలిగి ఉన్నదో మర్లపాలెం చెరువు వరకు ఆంత వెడల్పు కలిగి ఉండేది, ఇస్లాం పేట వరకు ఎమెల్యే యార్లగడ్డ చొరవతో కొంత ఆక్రమణలు తొలగించారు. సంతోషకరమైన విషయం అయిన్నపటికీ గన్నవరం దళితవాడ కాలని లో రోడ్డు వెంబడి వున్న ఇందిరమ్మ ఇచ్చిన స్థలాల వారు ఐతే చెప్పాల్సిన అవసరం లేదు.. గత ప్రభుత్వం జగన్ ఇచ్చిన స్థలాలు కు మించి సుమారు మూడు సెంట్లు భూమిని ఆక్రమించుకోవడం జరిగింది. రానున్న కాలంలో మర్లపాలెం గ్రామం, మర్లపాలెం హౌసింగ్ కాలనీ,తెంపల్లి గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి అయినందున, గన్నవరం స్రవంతి స్కూల్ దగ్గర నుంచి కరెంటు ఆఫీస్ మీదుగా దళితవాడ వరకు ప్రభుత్వ ఆక్రమితాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుకొంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

గోప్యంగా ఆస్తుల రీ సర్వే!

చిన్నచిన్న ఇళ్లు ఉన్నాయి. సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్ ఎదురుగా జక్కంపూడిలో జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం పథకం కింద నిర్మించిన జి+3 అపార్ట్‌మెంట్లలో వేలాది ఇళ్లు ఉన్నాయి. రీ సర్వే మెమోలో పేర్కొన్న నిబంధనలు ప్రకారం... కొత్తగా నిర్మించిన ఇళ్లకే గాకుండా నగరంలోని ప్రతి ఇంటి కొలతలూ తీయాలి. అలాగే తీసుకున్న ప్లాన్ ప్రకారం కాకుండా అదనంగా ఒక చిన్నపాటి గది నిర్మించినా అక్రమ నిర్మాణం పేరుతో 25 శాతం నుంచి 100 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

నలుగురు చైన్ స్నాచర్లు అరెస్టు

జల్సాలు, చెడు వ్యసనాలు అలవాటు పడి ఒంటరిగా ఉన్న మహిళల మెడలోని బంగారు ఆభరణాలను లాక్కొని వెళ్లిపోయేవాడని, ఈ విధంగా 15 నేరాలు, తమ్ముడు మహేష్‌తో కలిసి నాలుగు నేరాలు, రెండో భార్య వెంకట రమణతో కలిసి మూడు నేరాలు, మరదలు మొగిలి సంధ్యతో కలిసి మూడు నేరాలు చేసినట్లు తెలిపారు. చోరీ చేసిన ఆభరణాలను అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడని చెప్పారు. చైన్స్ స్నాచర్లను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎఎస్‌ఐలు బాలయ్య, స్వామి, సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ మిథున్, సురేష్ , షబ్బీర్, రమణలను సిపి అభినందించారు. ఈ సమావేశంలో క్రైమ్ డిసిపి తిరుమలేశ్వరరెడ్డి, క్రైమ్ ఏడిసిపి ఎం.రాజరావు, ఎసిపి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ రామ్‌కుమార్ పాల్గొన్నారు

యోగాంధ్ర పోటీల్లో పాల్గొనండి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా వార్డ్, సర్కిల్ స్థాయి యోగా పోటీలు జరగనున్నాయని, వార్డ్ స్థాయి విజేతలు సర్కిల్ స్థాయికి, సర్కిల్ స్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. బుధవారం కనకదుర్గ వారధి వద్దగల రివర్ ఫ్రెంట్ పార్కులో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానికి యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా వార్డ్ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. యోగా స్లోగన్, యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా vmcyogandhra@gmail.com మెయిల్‌కు పంపించాల్సి ఉంటుందని, తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు వివరాలను తెలియజేయాలి. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే షమీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట నారాయణ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఎన్‌టిఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం

ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: సాధారణ ఉద్యోగిగా కళామతల్లి ముద్దుబిడ్డగా పేద ప్రజల గుండె చప్పుడుగా క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగిస్తూ స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు అందుకున్న కీర్తిప్రతిష్టలు అజరామరమని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పేదలకు సేవలందించడం ద్వారా ఎన్‌టీఆర్ జిల్లాకు మరింత ఖ్యాతిని తీసుకొద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పూర్వ ముఖ్యమంత్రివర్యులు, కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ఎన్‌టీఆర్ జీవిత విశేషాలపై జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించి అనంతరం కళాక్షేత్ర నాట్య అకాడమీ, భాగవతుల వెంకటరామ శర్మ శిష్యబృంద సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వపడే విధంగా నందమూరి తారకరామారావు అమలుచేసి విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రూ. 2కే కిలోబియ్యం పథకంతో పాటు మండల విధానం ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువచేయాలనే ఉద్దేశంతో సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్‌టీఆర్ అని కొనియాడారు. సామాన్య రైతు కుంటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి కళారంగంలో ప్రవేశించారన్నారు. నవరస నటనా చాతుర్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ నటనకే వన్నె తెచ్చారన్నారు. దివిసీమ ఉప్పెన రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టినప్పుడు ప్రజలను ఆదుకునేందుకు సామాజిక స్పృహ కలిగిన కళాకారుడిగా జోలు పట్టి విరాళాలు సేకరించి బాధితులకు అండగా నిలిచారన్నారు. రాజకీయ నాయకుడిగా రంగప్రవేశం చేసి అతి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజా కేంద్రీకత పరిపాలన సాగించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లుగా భావించి పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ చిరస్థాయిగా కొనసాగుతున్నాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఎన్‌టీఆర్ చూపిన మార్గంలో పరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర సాధనకు కషిచేస్తున్నారన్నారు. ఎన్‌టీఆర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ రాష్ట్రాభివద్ధికి పునరంకితమై, పేదరికం లేని సమాజం కోసం పాటుపడాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర బుధవారంవిజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నందమూరి తారక రామారావు గారి జయంతి వేడుకలను సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులని, ఆయన ప్రజాసేవతో అపారమైన పేరు ప్రఖ్యాతులను సంతరించుకున్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రానికి చేసిన సేవలను మనం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం, వావిలాల పంచాయితీ రాజుగూడెం గ్రామ కాపురస్తులు కొమ్మినేని ప్రసాదరావు గారి కుమార్తె కొమ్మినేని భవాని అను నాకు చెందిన కె.డి.సి.సి. బ్యాంక్ తిరువూరు బ్రాంచి నందు పొందిన ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ (నెం. 306002085029 రు గలదు). సదరు బాండును తీసుకొని ది.27.05.2025న వస్తుండగా తిరువూరు బోసుబొమ్మ సెంటర్ లో పోయినది. సదరు బాండ్ ఎవ్వరికైనా దొరికిన యెడల ఈ దిగువ ఫోన్ నెంబరుకు సమాచారము యివ్వగలరు.

ఇట్లు
కొమ్మినేని భవాని,
సెల్. **9492485896**

వేలం ప్రకటన
మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 25/2009 in O.S No. 109/1996

బిట్వీన్ :
1) చలమలశెట్టి పూర్ణ వెంకట శివరమణ (డైడ్)
2) చలమలశెట్టి లక్ష్మీదేవి ..... D.Hr

మరియు

1) పాశం సూర్యకుమారి
2) పాశం వనవెంకట మహేశ్వర శంకరబాబు
3) పాశం వనవెంకట మహేశ్వర త్రినాధబాబు ..... J.Drs

పై నెంబరు ఇ.పి. తాలూకు J.Drs యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తముల లోని ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో ది. 25-6-2025వ తేదీన ఉదయం 10-30 గం.ల నుండి బహిరంగ వేలం జరుపబడును. కావున కావలసిన వారు సదరు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం :

కృష్ణాజిల్లా, బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, చిలకలపూడి గ్రామంలో R.S. No. 446/7 నందు గల య. 1.50 సెంట్లులోని య. 0.15 సెంట్లు శేరీ మెరకభూమికి హద్దులు :
తూర్పు : చలమలశెట్టి వెంకటేశ్వరరావు మరియు రాజధాని గోల్డు పొలం, దక్షిణం : పెరవల్లి నాగేశ్వర రామ రాజా గారి పొలం, పడమర : జె.డిఆర్స్ తాలూకు య.1-35 సెంట్లు మెరక భూమి, ఉత్తరం : మురికి కాల్వ.

డి.హెచ్.ఆర్. విలువ : రూ.60,000/-
అమీనా విలువ : రూ.10,50,000/-
రిజిష్టరు మార్కెట్ విలువ : రూ.9,00,000/-
వేలం తేది : 25-6-2025

ఇట్లు
వై.యు.ఎస్.వి.వి.సుబ్బారావు
D.Hr తరఫు న్యాయవాది
మచిలీపట్నం.

మచిలీపట్నం
ది.28-5-2025

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

డ్రైనేజీ పనులు సమర్ధవంతంగా నిర్వహించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : డ్రైనేజీ పనులు సమర్ధవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయం లో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని కోరారు. ఎస్ డి ఎం ఎఫ్ నిధులు 2,25,09,00 లతో కె బి కెనాల్ సహా నియోజకవర్గంలోని అన్ని సాగునీటి సంఘాల పరిధిలో చేపట్టిన పంట కాలవల్లో తూటుకాడ గుర్రపు డెక్క తొలగింపు పనులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఆవనిగడ్డ, నాగాయలంక మండలాల్లో 16 పంట కాలువల పూడిక తీత పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. అవనిగడ్డ రెగ్యులేటర్ కు ప్లాట్ ఫామ్ గోడ నిర్మించి రక్షణ పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, అయినంపూడి భాను ప్రకాష్, ఇరిగేషన్ శాఖ ఈఈ రావెళ్ల రవి కిరణ్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు

అడుగుకో గుంతతో ప్రయాణం నరకం

- అధ్వానంగా గోపవరపుగూడెం-కొండపావులూరు రహదారి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం లోని గొల్లనపల్లి రైస్ మిల్లు నుంచి కొండపావులూరు వెళ్లే మార్గం అధ్వానంగా తయారైంది. అడుగుకో గుంతతో ప్రయాణం నర కప్రాయంగా మారింది. గోపవరపు గూడెం సెంటర్ నుంచి కొండపావులూరు ఫ్లైఓవర్ వరకు భారీగా ధ్వంసమైంది. వైకాపా ప్రభుత్వం గుంతలు సైతం పూడ్చకపోవడంతో రోడ్డు మొత్తం దెబ్బ తింది. గొల్లనపల్లి రైస్ మిల్ నుంచి కొండపావులూరు మీదుగా పురుషోత్తపట్నం వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం కావడంతో తరచూ వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. వాహన చోదకులు, ప్రయాణికులు గత ఐదేళ్ల నుంచి ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో నైనా తమ సమస్య పరి ష్కారం అవుతుందని ఆశ పడిన వారికి నిరాశే మిగిలింది. ఇటీవల ఈ మార్గంలో గుంతలు పూడ్చేందుకు కూటమి ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూ రు చేసింది. అయితే పనులు చేపట్టలేదు. ఇటీ వల కురిసిన వర్షాలకు తారు రోడ్డు లేచిపోయి గుంతలే మిగిలాయి.

రోడ్డుపై ప్రయాణం నరకమే

గొల్లనపల్లి రైస్ మిల్ నుంచి గోపవరపు గూడెం మీదుగా కొండపావులూరు, పురుషోత్తపట్నం వరకు మధ్య దూరం సుమారు 7 కిలోమీటర్ల మార్గంలో

ధ్వంసమైన రోడ్డు

సుమారు 6 కిలోమీటర్ల మేర అడుగుకో గుంతతో అధ్వా నంగా మారింది. గోపవరపు గూడెం నుంచి ఫ్లైఓవర్ సమీపంలో ప్రయాణం నరకప్రాయమే. గుంతల్లో రోడ్డు వెతుక్కోవాల్సిందే. చినుకు పడితే వాటిలో నీరు చేరి గోతులు చెరువులను తలపిస్తున్నాయి. ఏ గుంత ఎక్కడుందో తెలియని పరిస్థితి. వాహనంపై కాస్త వేగంగా వచ్చి గుంతల్లో దింపితే మనిషి ఆసుపత్రికి వాహనం షెడ్డుకు చేరా ల్సిందే. ఇటీవల కొన్ని రహదారుల అభివద్ధికి అధికారులు నిధులు మంజూరు చేశారు. ఈ రహదారిని పూర్తి స్థాయిలో అభివద్ధి చేయడా నికి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని విన్నకోట గ్రామానికి చెందిన పేర్ని సురేష్ కుమార్తె పేర్ని శ్రీవిద్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించు కోలేని స్థితిలో ఉండగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి కింద వైద్య నిమిత్తం 3,50,000 రూపాయల చెక్‌ను బుధవారం పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందించారు. జనసేన పార్టీ కష్ణాజిల్లా కార్యదర్శి పేర్ని

జగన్, టీడీపీ టౌన్ నాయకులు పాంద్రాజు. సాంబయ్య , టిడిపి నాయకులు జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

ఫైనాన్స్ వ్యాపారి ఆత్మహత్య

- కోట్ల రూపాయలు ఎగవేతపై బాధితుల ఆవేదన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం శ్రీనగర్ కాలనీకి చెందిన ఫైనాన్స్ వ్యాపారి గూడపాటి శ్రీనివాసరావు(60) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. ఆకుకూర ఎస్ఐ చావా సురేష్ కాదనం ప్రకారం.. మృతుడు గన్నవరంలో ఫైనాన్సు వ్యాపారం చేసి, ఆ వ్యాపారంలో నష్టం రావడం వల్ల అప్పులపాలు అయ్యాడు. అప్పటినుండి ఆ అప్పుల గురించి మధనపడుతూ తీవ్రమైన వత్తిడికి గురై పొట్టిపాడు గ్రామంలోని పామాయిల్ తోటకు తన టీవీఎస్ స్కూటీపై బయలుదేరి వెళ్ళి అక్కడ గడ్డి మందు తాగి పడిపోయాడు. చిన్న కుమారుడు చూసి వెంటనే అంబులెన్స్‌కి ఫోన్ చేసి అందులో చిన్నవుటపల్లి పిన్నమనేని హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్కూరు పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గన్నవరం గవర్నమెంట్ హాస్పిటల్‌లో పోస్ట్ మార్టం నిర్వహించి తదుపరి మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఇదిలా ఉండగా గన్నవరం నియోజకవర్గంలోని పలువురు రైతులు, వ్యాపారుల నుంచి కోట్ల రూపాయలు ఇతను ఫైనాన్సులో తీసుకొని ఎగవేశాడు అని చెప్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ కేసులు కూడా పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యాయి. కోట్ల రూపాయలు రైతులు నుంచి వడ్డీకి తీసుకుని తర్వాత బోర్డు తిప్పేశాడు. అప్పులు ఇచ్చిన వాళ్ళ నుంచి ఒత్తిడి కూడా వస్తుందని చెప్తున్నారు. కోట్ల రూపాయలు తీర్చే అవకాశం లేక భరించలేని బాధతో ఆత్మ హత్య చేసుకున్నాడని తెలిసిన వారు అంటున్నారు. పోలీసులు ఆత్మహత్యగా కేసు నమోదు చేశారు.

మృతిచెందిన గేదెలు

అధికారుల నిర్లక్ష్యం

- విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి

ప్రజాశక్తి - నందివాడ : మండలంలోని ఇలపర్రు శివారు లక్ష్మీ నరసింహాపురం గ్రామం లో విద్యుత్ షాక్ తో రెండు గేదెలు మృతి చెం దాయి. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం గేదెల మందలోకి రోజూ లాగే హనుమంతు సుబ్బారావు, నగిరిపి నాగరాజు తమ గేదెలను పంపించారు. మందలో విద్యుత్ వైర్లు నేలపైనే ఉండడంతో ఆ గేదెలకి షాక్ తగిలి మృతి చెందాయి. అయితే విద్యుత్ అధికారులు రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి అక్కడ విద్యుత్ స్తంభం దగ్గర ఏపుగా పెరిగిన చెట్లను తొలగించక కిందకి వేలాడుతున్న కరెంటువైర్లు నిర్లక్ష్యంగా అలాగే నేలపైకి వేలాడే విధంగా వదిలేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడంతోనే ప్రమాదం జరిగిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

విద్యార్థులకు ఆటలు, చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - పామర్రు : మండల పరిధి జమీగొల్వేపల్లి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా బుధవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్యారమ్స్, చెస్, లూడో, హౌసీ, బిజినెస్, చైనీస్ చక్కర్ ఆటలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్ బహుమతులు అందించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయ పాటకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పామర్రు శాఖా గ్రంథాలయంలో బుధవారం జరిగిన వేసవిజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు గ్రంథాలయంలోని పుస్తకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆటపాటలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఆపద నుండి తప్పించుకునే సమయస్ఫూర్తి కథను గ్రంథాలయ అధికారిని టి వాణి వివరించారు. వేసవి విజ్ఞాన శిబిరాన్ని స్థానిక గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. బాలనంద బొమ్మల కథల పుస్తకం నుండి సమయస్ఫూర్తితో ప్రమాదం నుండి ఎలా తప్పించుకోవాలో వివరించారు. పేదల పాలిట పెన్నిదైన నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు** : మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో బుదవారం వేసవి విజ్ఞాన శిబిరం లో విద్యార్థిని, విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కె వరప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గ్రందాలయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ముందుగా మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనం, వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ నిర్వహకులు సిహెచ్ రామకష్ణ, హైస్కూల్ ఉపాధ్యాయులు ఎం మల్లేశ్వరరావు, టి శేషుబాబు పాల్గొన్నారు.

పామర్రులో...

గుడ్లవల్లేరులో...

కంకిపాడులో...

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ముగ్గురి అరెస్టు

ప్రజాశక్తి-ఉంగుటూరు : బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వారిని డ్రోన్ సాయంతో అదుపులోనికి తీసుకున్నట్లు ఉంగుటూరు పోలీసులు తెలిపారు. ఉంగు టూరు గ్రామ శివారులో డ్రోన్ కెమెరాల సహాయంతో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ముగ్గురిని గుర్తించి వారిని అదుపులోనికి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవింద్ తెలిపారు. బహి ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవన్నారు.

ఆరోగ్యం, పరిశుభ్రతపై ర్యాలీ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ పిహెచ్‌సిలో ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి మహిళలకు పలు సూచనలు తెలిపారు. ప్రతినెలా వచ్చే రుతుక్రమంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత లపై సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఎం ., భగవాన్, సి హెచ్ ఓ డి శంకరరావు,

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పీ.హెచ్.ఎన్ డి శ్రీలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ బి. విజయ్ కుమార్, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో వర్గీకరణ అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యాశాఖలో అన్నీ కేడర్ల తత్సమాన పదోన్నతులలో ప్రభుత్వం ఇటీవల జారీచేసిన యస్.సి. వర్గీకరణ ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ కి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బి.మరియ కుమార్, బొకినాల కష్ణ,జిజ్జువరపు, అనిల్,గంధ్రపు శీనయ్య, లీగల్ అడ్వైజర్ అద్దేపల్లి నిరంజనరావు, సోమేశ్వరరావులు ఉన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో నివాళి

విజయవాడ : తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలతో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. దివంగత వీర జవాన్ మురళీ నాయక్ కు నివాళులర్పించారు. సైనికుల త్యాగాలను ప్రస్తుతిస్తూ విశ్రాంత పోలీస్ అధికారి, సీనియర్ నటులు వేమూరి నాగేశ్వరశర్మ రూపొందించిన దేశభక్తి గేయ సి.డి.ని ఏపీ సృజనాత్మకత, సంస్కృతి సమితి సీఈఓ ఆర్.మల్లికార్జునరావు ఆవిష్కరించారు. తపస్వి అధినేత సూర్యదేవర జగన్నాథరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది వేమూరి హజరత్తయ్యగుప్తా అధ్యక్షత వహించారు. ప్రముఖ విద్యా కన్సల్టెంట్ డాక్టర్ ఎం.సి.దాస్, సీనియర్ గాయకులు కుమార సూర్యనారాయణ అతిథులుగా విచ్చేశారు. దండమూడి తపస్వినీ నాగ్ జ్యోతి ప్రజ్వలన గావించారు. నాట్యాచార్య హేమంత్ కుమార్ దర్శకత్వంలో చిన్నారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వీర్ల వరప్రసాద్ రచన 'అమ్మో.. గుత్తొంకాయ్' హాస్య నాటికను భాస్కర్ వెనిగళ్ల దర్శకత్వంలో శ్రీ బాలాజీ కల్చరల్ ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించారు.

దేవస్థాన భూములు బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన మండలంలోని అనుమంచిపల్లి, ధర్మవరపాడు తండా గ్రామాల్లో గల వ్యవసాయ భూములకు 3 సంవత్సరాల కాల పరిమితికి బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలంపాటల్లో చంద్రమౌళేశ్వర స్వామి 97,500 మరియు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం 1,71,000 ఆదాయం లభించిందని, ఈ బహిరంగ వేలం పాటలో పర్యవేక్షణ అధికారిగా షేర్ మహమ్మద్ పేట దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఏ వైష్ణవి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పీకే శివప్రసాద్ పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సి జయ ప్రకాష్ బాబు తెలిపారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మహనీయులైన భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన శంకుస్థాపన చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు తోటపల్లి సురేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు కోట డానియేల్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య, గ్రామ సర్పంచ్ కేసర సైదులు, ఎంపిటిసి సభ్యులు కీసర లోకేశ్ శంకుస్థాపన చేశారు.

శ్రమ దోపిడీలో ఉపాధి కార్మికులు

ప్రజాశక్తి - మైలవరం : ఉపాధి కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. చేసిన పనులకు సకాలంలో డబ్బులు రాకపోవడంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు పస్తులు ఉంటున్నారు. ఓట్ల కోసం దండాలు పెట్టిన నాయకులు అధికారం వచ్చిన తర్వాత కూలి డబ్బులు రాలేదని చెప్పినా పట్టించుకోవడంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో చేసిన పనులకు డబ్బులు రాకపోవడంతో పచ్చడి మెతుకులే తినాల్సి వస్తుందని పలువురు ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు వినిపిస్తున్నాయి.

రెండు నెలలుగా రాని కూలి డబ్బులు

గత 2, 3 నెలలుగా చేసిన పనులకు కూలి డబ్బులు రాకపోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఉపాధి పనులకు వెళ్లలేక మరో పని చేయలేక, చేతిలో చిల్లి గవ్వలేక, కనీస సౌకర్యాలు తీరక బతుకు కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండు వారాలకే జమ అయ్యేవి

గతంలో చేసిన ఉపాధి పనుల కార్మికులకు సంబంధించి రెండు వారాలకు వారి అకౌంట్లో డబ్బులు జమ అయ్యేవి. ప్రస్తుతం రెండు మూడు నెలలు అవుతున్న డబ్బులు జమ కావడం లేదు. ఒక్కొక్క కార్మికుడికి సుమారుగా రోజుకు 300 నుంచి 350 వరకు వస్తుంది. ఒక ఇంట్లో జాబ్ కార్డు కలిగిన భార్యాభర్తలుంటే వారిరువురికి కలిపి వారానికి సుమారు 4 వేలు రావడంతో కుటుంబ అవసరాలు ఇట్టే గడిచిపోతుండేవని కూలీలు పేర్కొంటున్నారు.

ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో

నైపుణ్యం లేని కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకాన్ని 2005వ సంవత్సరంలో ప్రారంభించారు. పథకం ఉద్దేశం మంచిదైనప్పటికీ పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంబించడంతో ఈ పథకానికి తూట్లు పడుతున్నాయి. ప్రస్తుతం ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

మైలవరం నియోజకవర్గంలో

నియోజకవర్గంలో మైలవరం మండలానికి సంబంధించి 10,200 మంది ఉపాధి కార్మికులు రిజిస్టర్ చేయించుకోగా రోజుకు 8, వేల మంది ఉపాధి కూలిపనులు చేస్తున్నారు. రెడ్డిగూడెం మండలంలో 23,919 రిజిస్టర్ చేయించుకోగా 4,800 మంది, జి.కొండూరు మండలంలో 23,194 మంది రిజిస్టర్ చేయించుకోగా 4,484 మంది, ఇబ్రహీంపట్నం

మండలంలో 10,626 మంది రిజిస్టర్ చేయించుకోగా 1,912 మంది రోజు హాజరవుతున్నారు.

అధికారుల దష్టికి తీసుకెళ్లాము- ఎన్ మున్ని, ఏపీవో మైలవరం

కార్మికులు చేసిన పనికి నగదు వారి అకౌంట్లో జమ అవ్వటానికి జాప్యం జరుగుతుంది. పేమెంట్లు క్రెడిట్ అవుతున్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము. త్వరలోనే అందరికీ డబ్బులు జమవుతాయి.

వేతనాలు ఇవ్వటం లేదు- కోట కళ్యాణ్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

ఉపాధి కార్మికులకు 13 వారాలుగా వేతనాలు ఇవ్వటం లేదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుంది. పోరాడి సాధించుకున్న ఈ పథకాన్ని తిరిగి పోరాడి రక్షించుకోవాలి. పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఈ పథకానికి మొండి చేయి చూపుతున్నారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు.

బకాయిలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఉపాధి హామీ కూలీల బకాయి సొమ్ములను వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎ. కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బాధిత కూలీలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ కూలీలకు గత పది వారాల నుండి ఉపాధి కూలీలు సొమ్ములు రానందున గత్యంతరం లేని స్థితిలో ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారన్నారు. రెక్కాడితేగాని, డొక్కాడని కూలీలకు నెలలు తరబడి కూలి సొమ్ములు రాకపోతే కూలీలు ఏం తిని పనిచేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉపాధి హామీ కూలీల డబ్బులు 7 కోట్ల రూపాయలు బకాయి సొమ్ములు రావాల్సి ఉండగా ఒక్క ఎ.కొండూరు మండలంలో 70 లక్షల రూపాయలు కూలీలకు డబ్బులు రావాల్సి ఉందన్నారు. ఉపాధి హామీ కూలీ డబ్బులు నెలల తరబడి రానందున ఉపాధి పనికి కూలీలు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రభుత్వాలు ఉపాధి హామీ పనిని నీరు గార్చేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గిస్తూ కూలీలను ఉపాధి హామీ పనికి దూరం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ పని పోరాడి సాధించుకున్న పని అని, దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం కూలీలకు ఎంతైనా ఉందన్నారు. ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, పని ప్రదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, బకాయి సొమ్ములను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏపీవో అనురాధకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు ఎస్. ఆనందరావు, పి.గోపి రాంబాబు, చిన్న భద్రాచారి, సిహెచ్. శ్రీనివాసరావు, సాంబశివరావు, వెంకట్రావు, జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీవో అనురాధకు వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమణబాబు

డిజిటల్ ఫైనాన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో పాత బస్టాండ్ బాబు జగజీవన్ రావు భవన్‌లో నమస్తే పథకం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం వివరాలు సేకరించి, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో చోటు కల్పించడం లక్ష్యంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది వేస్ట్, హేర్, పికెర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు పర్యావరణ పరిశుభ్రతను కాపాడటంలో, పునఃప్రయోజన శ్రేణిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ రమణ బాబు, అనిల్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త, నమస్తే పథకం, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్, జె.ఫణి శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి, ప్రవల్లిక, సిటీ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు. ఇండియా పోస్టు ఆఫీసు ప్రతినిధులు పాల్గొని, డిజిటల్ ఫైనాన్స్‌పై అవగాహన కల్పించారు. ఖాతాల అనుసంధానంలో సహాయం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులకు గుర్తింపు ఇస్తూ, వారికి సామాజిక భద్రత, ఆరోగ్య సేవలు, జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడానికి దోహదపడుతుందని వివరించారు.

కంప్యుటేషనల్ కెమిస్ట్రీతో నాణ్యమైన పరిశోధనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిజమైన ప్రయోగాల కోసం అవసరమైన ఖరీదైన రసాయన పదార్థాలు, సామగ్రి అవసరం లేకుండా సాఫ్ట్‌వేర్‌లో మోడలింగ్ ద్వారా నాణ్యమైన పరిశోధనలు చేయడం కంప్యుటేషనల్ కెమిస్ట్రీ ద్వారా సాధ్యమవుతుందని ఎస్.ఆర్.ఎం విశ్వవిద్యాయలం రసాయనశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ కుమార్ రావా అన్నారు. కె.బి.ఎన్. కళాశాల రసాయనశాస్త్ర విభాగం, రీసెర్చ్ సెల్ సంయుక్త నిర్వహణలో బుధవారం 'కంప్యుటేషనల్ కెమిస్ట్రీ' అంశంపై ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేష్ కుమార్ మాట్లాడుతూ కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ మేళవింపుతో ఏర్పడిన రసాయనిక పరిశోధన విభాగమే కంప్యుటేషనల్ కెమిస్ట్రీ అని, దీనిద్వారా అణువు స్థాయిలో జరిగే మార్పులను సైతం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చన్నారు. డ్రగ్ డిజైన్‌లో మాలిక్యూళ్లను మోడలింగ్ చేసి, తక్కువ సమయంలో ప్రభావవంతమైన మందులను అభివృద్ధి చేయవచ్చన్నారు. ల్యాబ్‌లో జరిగే సుదీర్ఘ ప్రయోగాల కన్నా కంప్యూటర్ సిమ్యులేషన్ ద్వారా వేగంగా ఫలితాలను పొందొచ్చన్నారు. పారిశ్రామిక రసాయనాలు పరిసరాలపై చూపే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయటం సాధ్యమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఫార్మసీ, మెటీరియల్స్ సైన్స్, బయోకెమిస్ట్రీ వంటి అనేక రంగాల్లో కంప్యుటేషనల్ కెమిస్ట్రీ విస్తృతంగా ఉపయోగపడుతోందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, విభాగాధిపతి ఒ.శైలజ, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ కుమార్

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్) : సిపిఎం, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో పెహల్గంలో ఉగ్రవాదుల కాల్పులకు మృతి చెందిన వారికి బుధవారం నివాళి అర్పించారు. దేశంలో ఉగ్రవాదం నశించాలని, యుద్ధోన్మాదం నశించాలని, మత సామరస్యాన్ని కాపాడాలని, దేశ సమైక్యత సమగ్రతలను కాపాడాలని, లౌకికవాదాన్ని కాపాడుకో వాలని నినాదాలు ఇస్తూ హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్డులోని సిఐటియు కార్యాలయం నుండి హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్లు ప్రదర్శన చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దేశం మొత్తం ఖండిస్తుందని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడుతుందని దానికి నిదర్శనం దేశవ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాలే ఒక ఉదాహరణ అని అన్నారు. జమ్మూ కాశ్మీర్ అనేది భారతదేశంలో అంతర్భాగమని దీనికి మొదటనుంచి భారత దేశ పౌరులంతా కట్టుబడి ఉన్నారని, దీనినేదో పరిష్కారం చేయడానికి మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా మాయమాటలు చెప్పడం మరొకవైపున ఆంక్షలు విధించడం వల్లనే యుద్ధం ఆగినట్లు ప్రకటించడం అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లం వెంకటేశ్వరావు, మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు బేతా శ్రీనివాసరావు, ఆర్ సి పి రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజనాల సురేష్, శ్రామిక మహిళ జిల్లా కార్యదర్శి ధనలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు తోట సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న కిషోర్

ఘనంగా క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లిలో యన్‌టిఆర్ పశు వైద్య కళాశాల 15వ వార్షిక కళాశాల క్రీడా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ ప్రొ. పి.వి.యెస్. కిషోర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల మధ్య క్రీడా స్ఫూర్తి, ప్రతిభ ఈ క్రీడల ద్వారా వ్యక్తమవుతుందని తెలిపారు. వత్తి విద్యా కళాశాలల్లో నిత్యం చదువులతో గడిపే విద్యార్థులకు ఈ క్రీడలు ఉపశమనాన్ని కల్పిస్తాయని, క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని తెలిపారు. ఈ క్రీడోత్సవంలో భాగంగా సుమారు 410మంది విద్యార్థులు విద్యార్థినిలు క్రీడా ప్రతిజ్ఞ కావించి సామూహిక మార్చ్ నిర్వహించడం పలువురిని ఆకర్షించింది. కళాశాల అసోసియేట్ డీన్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం కావించారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. సిహెచ్. వెంకట శేషయ్య, విద్యార్థి సంబంధ వ్యవహారాల అధికారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు డా. బి. కష్ణ దీపిక, పలువులు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : గురు, శుక్రవారాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాసరావు కోరారు. బుదవారం ఉంగుటూరు సబ్ స్టేషన్ ఏరియాలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 29,30 (గురు, శుక్రవారాలలో) తేదీలలో ఉంగుటూరు పరిది లో 400కెవి కొత్త లైన్ల ఏర్పాటు పని జరుగుతున్నందున ఉంగుటూరు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, గారపాడు, పొణుకుమాడు, ఎలుకపాడు, నాగవరప్పాడు, తుట్టగుంట, వెన్నూతల, వేంపాడు, వెల్దిపాడు,తరిగోప్పల గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ఉంగుటూరు ఎఇ అనగాని నాగేశ్వరావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని థియేటర్ల యాజమాన్యాలపై చర్యలు

బందరులో తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ స్వాతి

- బందరు ఆర్‌డిఒ స్వాతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : థియేటర్లలో తిను బండారాలు, ఇతర వస్తువులు ఎంఆర్పి ధరలకు మించి అమ్మ రాదని, కాల పరిమితి దాటిన వస్తువులు అమ్మ రాదని నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి పివిఆర్ థియేటర్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. బుధవారం నగరంలోని పివిఆర్ థియేటర్ ను మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి ఆకస్మిక తనిఖీ చేశారు. థియేటర్లో వసూలు చేస్తున్న ఫీజులు తినుబండారాలపై ఉన్న ధరలు, థియేటర్ లైసెన్స్ రికార్డులు ఆర్డీవో పరిశీలించారు. అనంతరం ఆర్డిఓ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ థియేటర్లో తినుబండారాలపై ఉన్న ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా అమ్ముతున్నారా, ఎటువంటి ఫీజులు వసూలు చేస్తున్నారు.. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సీటింగు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు ఎలా ఉన్నాయో పరిశీలన చేశామన్నారు. రహదారులు భవనాలు, అగ్నిమాపక శాఖలు, ఫిలిం చాంబరు, ఫుడ్ సేఫ్టీ వారి నుంచి ఎలాంటి అనుమతులు తీసుకుంటున్నారు కూడా సంబంధిత రికార్డులను పరిశీలించామన్నారు. థియేటర్ యాజమాన్యం కాల పరిమితి దాటిన వాటిని అమ్మితే చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ తనిఖీలో ఆర్డిఓ వెంట తహసిల్దారు నాగభూషణం రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉయ్యూరులో సినిమా థియేటర్ల తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో సినిమా థియేటర్లను తహసీల్దార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. శాంతి థియెటర్లో ఆహార పదార్థాల ధరలు తనిఖీ చేసి, బోర్డుపై ధరలు స్పష్టంగా కన్పించేలా ఉండాని థియేటర్ యాజమాన్యాన్ని ఆదేశించారు. థియెటర్లో వాహనాలకు పార్కింగ్ ఫీజు వసూలు చేయరాదని హెచ్చరించారు. పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుమే ఇప్పటికే థియె టర్ యాజమాన్యానికి షోకాజ్ నోటీస్ ఇచ్చామని తెలిపారు. ఆర్ ఐ యతేంద్రియులు, వీఆర్వోలు తనిఖీలో పాల్గొన్నారు.

ఉయ్యూరులో తనిఖీ చేస్తున్న తహసీల్దార్

నేడు వేకనూరులో 'వికసిత కృషి సంకల్ప అభియాన్'

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కషి సంకల్ప అభియాన్ కార్యక్రమం గురువారం గ్రామాల్లోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సాన్వయకర్త డాక్టర్ సుధారాణి తెలిపారు. బుధవారం వేకనూరులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ దేశ రైతాంగానికి సాగు సాంకేతిక పరిజ్ఞానం ప్రభుత్వం అందజేసే పథకాలు రైతులకు అవసరమయ్యే ఇతర సాంకేతిక సమాచారాన్ని శాస్త్రవేత్తల బందం ద్వారా నేరుగా వారి వారి గ్రామాలకు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్దేశించారన్నారు. ఇందులో భాగంగా రైతులు ఖరీఫ్‌కు ముందుగా చేపట్టవలసిన పనులు, మట్టి నమూనా పరీక్షలు, నేల ఆరోగ్యానికి అనుగుణంగా యాజమాన్యం, నూతన వంగడాలు యాంత్రీకరణ, వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం వంటి అంశాలను రైతులకు నేరుగా వారి గ్రామాలలో చర్చించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం మే 29 నుండి జూన్ 12 వరకు జిల్లాలోని వివిధ గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మొట్టమొదటిగా వేకనూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని సుధారాణి కోరారు.

వెండి కుంభహారతి బహూకరణ

వెండిహారతి అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరంలో అమ్మవారికి 235 గ్రాముల వెండి కుంభహారతిని పబ్బతి సత్యనారాయణ అండ్ సన్స్ వారి మనవరాలి రిషిత శ్రీ సంజన పుట్టినరోజు సందర్భంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రార్థనా మందిరం అధ్యక్షులు కందగడ్డల కష్ణారావు పెదబాబు కోశాధికారి మడుపల్లి బాలకష్ణమూర్తి ఉపాధ్యక్షులు కూర్మాల సత్య శ్రీనివాస్ కుమార్ మరియు భక్తులు పాల్గొన్నారు వెండి కుంభ హారతిని సమర్పించిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

పంట కాలువ ఆక్రమణలపై సర్వే


సర్వే చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం రామరాజు పాలెం నుంచి ఆకుమర్రు, గొల్లపాలెం పంట పొలాలకు సాగు నీరు వెళ్ళే పంట కాలువ అక్రమణలకు గురైందని రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై రెవిన్యూ అధికారులు స్పందించి బుధవారం సర్వే నిర్వహించారు. గూడూరు మండల తహసీల్దార్ డి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వేయర్ మురళీకష్ణ సిబ్బందితో పంట కాలువ సర్వ్ చేపట్టారు.ఎలాంటి వివాదం తలెత్తకుండా ఉండెందుకు పోలీస్ బందోబస్తుతో రైతుల సమక్షంలో అధికారులు సర్వే నంబర్ల వారీగా హద్దులు నిర్ధారిస్తూ సర్వే చేశారు.

ఎస్‌సి యువతకు ఫుట్‌వేర్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కృష్ణాజిల్లా లోని నిరుద్యోగ యస్.సి యువతి యువకులకు స్టిచింగ్ ఆపరేటర్ ఫుట్ వేర్‌లో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్ ఇన్చార్జి కార్య నిర్వాహక సంచాలకులు షాహిద్ బాబు షేక్ ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ గుంటూరులోని నల్లపాడు శిక్షణా కేంద్రంలో సి డాప్, లీడ్ క్యాప్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారన్నారు. సదరు శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయము కుడా కల్పిస్తామన్నారు. 19సంవత్సరాలల నుండి 40 మధ్య వయస్సు గల పదవతరగతి పాస్ / ఫెయిల్, అయిన యువతి యువకులు ఆదార్, రేషన్ కార్డ్, కులధ్రువీకరణ పత్రము తో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ 4 తో దరఖాస్తు చేసుకొవలన్నారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం వీరికి ఉపాధి కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9652057244, 9866889424 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

లోగో ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఆశాలత

పేదల ఆకలి తీర్చడం అభినందనీయం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : రాష్ట్రంలో వజ్రాభరణాలు, బంగారు నగల వ్యాపారంలో పేరుగాంచిన మలబార్ గోల్డ్ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ముందుకు రావడం సంతోషకరమని జిల్లా కేంద్ర సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆశాలత పేర్కొన్నారు. బుధవారం వరల్డ్ హంగర్ డే పురస్కరించుకుని మచిలీపట్నం మలబార్ గోల్డ్ షోరూం సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 41 వేల మందికి ఆహారాన్ని అందించే సామాజిక సేవ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆశాలత ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరల్డ్ హంగర్ డే సందర్భంగా భారత్, జాంబియా దేశాలలో మలబార్ గోల్డ్ యాజమాన్యం ఆహార పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. మచిలీపట్నం మలబార్ గోల్డ్ షోరూం నిర్వాహకులు నస్విక్, జతిన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బుధవారం ఒక్కరోజులోనే 70000 మందికి అన్నదానం చేయడంతో పాటు ఏడాది కాలంలో రెండు కోట్ల 50 లక్షల మందికి ఆహారం అందించే కార్యక్రమాలను మలబార్ గోల్డ్ చేపట్టినట్లు తెలిపారు.

వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కోడూరు : పాలకాయతిప్ప కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో పాలకాయతిప్ప గ్రామంలో బుధవారం వాలీబాల్ స్పోర్ట్స్ మీట్ 2025 నిర్వహించారు. పాలకాయతిప్ప, తీర ప్రాంత గ్రామాల నుంచి వాలీబాల్ టీమ్లు పాల్గొన్నాయి. డాల్ఫిన్ బాయ్స్ జట్టు, షార్క్ ఫైటర్స్ జట్టు ఫైనల్ కు చేరుకోగా ఈ రెండు టీంల మధ్య జరిగిన హెూరాహెూరీ పోరులో డాల్ఫిన్ బాయ్స్ జట్టు విజయం సాధించింది. విన్నర్స్ డాల్ఫిన్ బాయ్స్, రన్నర్స్ షార్క్ ఫైటర్స్ రెండు టీం లకు మెరైన్ సీఐ సురేష్ రెడ్డి బహుమతులు పాల్గొన్న ప్లేయర్స్ అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకాయతిప్ప మెరైన్ ఎస్ఐ ఉజ్వల్ కుమార్, డబ్ల్యూ ఎస్ ఐ మాధురి, గ్రామ పెద్దలు తీరప్రాంత క్రీడాకారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం వద్ద ఉపాధి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - వత్సవాయి :
అనిగండ్లపాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు ధర్నా చేపట్టారు. ఎన్.ఆర్.జై.యస్ ఫీల్డ్ స్టాఫ్ రమణ ఎటువంటి అక్రమాలు చేయలేదని, అందరం పనికి వెళ్లి పనిచేస్తేనే మస్టరు వేసేవారని తెలిపారు. పనిచేస్తేనే మా అకౌంట్‌లో డబ్బులు పడ్డాయని, ఎలాంటి అక్రమాలు చేయలేదని సచివాలయం వద్ద ధర్నా చేపట్టారు. సమాచార హక్కు చట్టం కింద ఫిర్యాదు చేసిన వ్యక్తిని పిలిపించాలని గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. పెనుగంచిప్రోలు పోలీసుల సహకారంతో అధికారులను కారు ఎక్కించగా కారును సైతం గ్రామస్తులు అడ్డుకున్నారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ రంగ ప్రవేశంతో గొడవ సద్దుమణిగింది.

వైసిపి కార్యకర్తలకు పరామర్శ

ప్రజాశక్తి - వత్సవాయి : అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన కొందరు వైసిపి కార్యకర్తలను పలువురు నాయకులు బుధవారం పరామర్శించారు. తుమ్మల మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో వైసిపి కార్యకర్తలు కురువేళ్ల రాయప్ప, తుమ్మల గోపి, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల శ్రీనివాసరావు, తుమ్మల విశ్వనాథంను పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైసిపి అధికార ప్రతినిధి, మాజీ నెట్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్, వైసిపి జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు మనోహర్ ఆపరేషన్ చైర్మన్ రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శికన్నమాల శామ్యూల్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిశీలం మంగారావు, తదితరులున్నారు.

ఆటో బోల్తా ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి వత్సవాయి :
అదుపుతప్పి ఆటో పల్టీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని సింగవరం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు పెనుగంచిప్రోలు నుంచి సింగవరం వైపు వెళు న్న ఆటో మూలమలుపు వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఆ ప్రమాదంలో పెనుగంచిప్రోలుకు చెందిన ప్రయాణికులు రేగళ్ల భరత్, అమర్ గాయపడ్డారు. వారిని పెనుగంచిప్రోలు ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ దర్యాప్తు చేస్తున్నారు.

హామీల అమలు జగన్‌కే సాధ్యం : వైసిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
ఇచ్చిన హామీలు నెరవేర్చడం మాజీ సిఎం జగన్‌కే సాధ్యమని వైసిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి బాజీ బాబా అన్నారు. టీడీపీ మహానాడు జరుగుతోన్న వేళ ఆ పసుపు పండుగపై మహానాడు పెద్ద డ్రామాగా బాజీ బాబా బుధవారం ఒక ప్రకటనలో అభివర్ణించారు. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టిడిపి వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..? అని ప్రశ్నించారు. టిడిపి వాళ్ల ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాల్లో పొందుపర్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారన్నారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారన్నారు.

వాడవాడలా ఎన్‌టిఆర్ జయంతి

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు టిడిపి ఆధ్వర్యంలో బుధవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. చీరలు, దుస్తులు పంపిణీ చేసి అన్నదానాలు నిర్వహించారు.

ప్రజాశక్తి - విజయవాడ : నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు వారి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర బుధవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్, పశుసంవర్ధక శాఖ సంచాలకుల కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సం. డా. టి. దామోదర నాయుడు, అదనపు సంచాలకులు, డా. సింహాచలం, డా.రజని, డా.వెంకట రావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, అన్ని గ్రామాల్లో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. **కంచికచర్ల :** స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల ఎన్టీఆర్ విగ్రహానికి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీ నారాయణ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా రత్నం, రమేష్, అన్నదాత రామకృష్ణ, పాల్గొన్నారు. మండలంలోని గండేపల్లి, గ్రామంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు మందడపు రామకష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పెండ్యాల, పరిటాల, గొట్టుముక్కల, గని ఆత్మకూరు, మోగులూరు, తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. **వత్సవాయి :** మండలంలోని లింగాల వత్సవాయి, పోలంపల్లి, భీమవరం, కన్నీరేడు, మక్కపేట, మంగళ్ళు, ఖమ్మంపాడు తదితర గ్రామాల్లో టిడిపి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తదితరులు నివాళులర్పించారు. **మైలవరం :** మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరంలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ సెంటర్ కూడలిలో ఉపాధి కూలీల మధ్య కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జి నాగమల్లేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **భవానీపురం :** స్థానిక మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద ప్రముఖ వ్యాపారవేత్త తుమ్మల వంశీ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళు లర్పించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి సీట్లు పంచి పేద మహిళలకు చీరల పంపిణీ బుధవారం చేయడం

వీఎంసి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన కమిషనర్ ధ్యానచంద్ర

జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వేమూరు మల్లికార్జున రావు, కె శివ శర్మ, రేగల్ల లక్ష్మణ రావు,పుచ్చ సతీష్ రెడ్డి, రెంటపల్లి రవికుమార్, రామిశెట్టి విజయ్, స్థానికులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ రైతు పేట, గాంధీ సెంటర్, హనుమంతుపాలెం, అశోక్ నగర్ ఏరియాలో ఎన్‌టిఆర్ జయంతి నిర్వహించారు. **వన్‌టౌన్ :** మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో గల ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, సమితిబోర్డు డైరెక్టర్స్ చలసాని చక్రపాణి, ట్రస్ట్ డైరెక్టర్ గోళ్ళ పూర్ణ మల్లికార్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరులో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మధిర రోడ్డు, జైభవి సెంటర్‌లో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళు లర్పించారు. గ్రామాల్లో కూడా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. టిడిపి నాయకులు సంకురాత్రి జనార్ధనరావు, తాళ్లూరి రామారావు, బొమ్మసాని మహేష్, మార్కండేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, బైక్ ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు చేరుకొని ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

సినిమా థియేటర్లలో తనిఖీ

విస్సన్నపేట థియేటర్లో పరిశీలిస్తున్న అధికారులు

మైలవరం థియేటర్లో ...

నందిగామలో...

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని పలు సినిమా థియేటర్లలో బుధవారం తహశీల్దార్ అబ్దుల్ దరియా ఆకస్మిక తనిఖీలు చేశారు. థియేటర్‌లోని క్యాంటీన్లలో తిను బండా రాలకు సంబంధించి ధరల పట్టిక, ప్రేక్షకులకు ఏ ధరలకు టికెట్లను అమ్ముతున్నారనే దానిపై ఆరా తీశారు. టాయిలెట్, థియేటర్ పరిసరాలను పరిశీలించారు. మైలవరంలో రెండు థియేటర్లు ఉన్నాయి. రెండు వారాల నుంచి ఒక థియేటర్‌కు ప్రేక్షకులు రాకపోవడంతో ఆపేశారు. మరో థియేటర్లో ప్రేక్షకులు వచ్చిన దాన్నిబట్టి రోజుకు ఒక షో మాత్రమే నిర్వహిస్తున్నట్లు థియేటర్ నిర్వాహకులు తెలిపినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. రెండు థియేటర్లలో అన్ని ఎక్విప్మెంట్లు ఉన్నట్లు తహశీల్దార్ అబ్దుల్ దరియా తెలిపారు.

విస్సన్నపేటలో : విస్సన్నపేట మండల కేంద్రంలో ఉన్న రెండు సినిమా థియేటర్లను బుధవారం రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా థియేటర్లు నిర్వహించే యాజ మాన్యం ప్రమాదాలకు సంబంధించి సరైన సదు పాయాలు ఉన్నాయో లేవో పత్రాలు లైసెన్సులు మొదలైన వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామలో : నందిగామ సినిమా థియేటర్లలో టికెట్లు, శీతల పానీయాలు, తినుబండారాలు ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ నూతక్కి సురేష్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు సినిమా థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. థియేటర్లకు సంబం ధించిన లైసెన్స్‌లను, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. యాజమాన్యం కల్పిస్తున్న సౌక ర్యాలను, పరిసరాలను పరిశీలించి ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం థియేటర్లను నడపాలి తప్ప నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీలో మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక పఠనం

విజయవాడ : విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నందమూరి తారక రామారావు గారి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ విచ్చేసి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రందాలాయాధికారి కె.నాగరాజు, ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కళ్ళేపల్లి మధుసూదనరాజు, భీరం వెంకటరమణ, వేసవి శిక్షణా శిభిరం విద్యార్థులు, డ్రాయింగ్ టీచర్ స్వాతి పూర్ణిమ, గ్రంథాలయ సిబంది, పాఠకులు పాల్గొన్నారు **ప్రజాశక్తి - మైలవరం :** వివిధ రకాల పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని ఉపాధ్యాయులు వాడపల్లి వసంతరావు అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు బుధవారం పుస్తకాలు చదవడం వల్ల కలిగే ఉపయోగాలు, సెల్‌ఫోన్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదే పదే సెల్‌ఫోన్లు చూడటం వల్ల కంటి చూపుతో పాటు, చదువుకు కూడా ఆటంకం కలుగుతుందన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు లో భాగంగా బుధవారం విద్యార్థులకు మొదటిగా పుస్తక పఠనం చేయించి కథలు చెప్పించారు. తదుపరి ఎన్‌టిఆర్ 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటంనకు పూల మాలతో విద్యార్థులు, సిబ్బంది కలిసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారిని ఆలేటి ప్రభ నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర గురించి వివరించారు. అనంతరం చివరిగా విద్యార్థులకు లెమన్ అండ్ స్పూన్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జె శ్యామల, బీడీసీ మల్లిక, రమేష్, రాము పాల్గొన్నారు.

మైలవరం గ్రంథాలయంలో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు వసంతరావు

విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో...

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

- పలుచోట్ల 102 జయంతి వేడుకలు

బందరులో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. టిడిపి నాయకులు, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల కేక్‌లు కట్ చేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నందమూరి తారక రామారావు జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లాస్థాయి వేడుకలను జిల్లాయంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, రాష్ట్ర శాసనసభ ఎథిక్స్ కమిటీ అధ్యక్షులు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలసి మాజీ ముఖ్యమంత్రి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి పేద ప్రజల పక్షాన నిలిచారని కొనియాడారు. అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ,జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలపై ప్రసంగించారు. కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీవో కే స్వాతి, జడ్పీ ఇన్చార్జ్ సీఈఓ ఆనంద్ కుమార్, స్థానిక నాయకులు టిడిపి పట్టణ అధ్యక్షుడు లోగిసెట్టి వెంకటస్వామి పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శప్రాయుడు ఎన్ టి రామారావు : ఎస్పీ

సినిమా ,రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసి భావితరాలకు ఆదర్శంగా నిలిచిన ఆదర్శప్రాయుడు ఎన్ టి రామారావు అని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో రామారావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్పీతోపాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** చల్లపల్లి ఎన్టీఆర్ పార్క్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు దంపతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు ఎగరేశారు. అనంతరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎర్రగడ్డ దంపతులు, మోర్ల రాంబాబు, మెండు కొండలు కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ సర్పంచి పైడిపాముల కష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, టిడిపి సీనియర్ నాయకులు సజ్జా చలపతిరావు, నేతలు షేక్ నభీ ఘోరి, రావి చిట్టి, మిక్కిలినేని మధు, మోర్ల శివ, కొడాలి మురళి, తాతినేని సాయి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్లో కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అలాగే వీరవల్లి గ్రామంలో కూడా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. లంక బాబు సురేంద్రమోహన్ బెనర్జీ , గుండపనేని ఉమ వరప్రసాద్, కలపాల శ్రీధర్, పిల్లా అనిత,లంక అజయ్ పాల్గొన్నారు అలాగే కేసరపల్లి గ్రామంలో శివాలయం సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ సీనియర్ నాయకులు మూల్పూరు వెంకట లక్ష్మీ ప్రసాద్ ,ఆలూరు రామకష్ణ కోటేశ్వరరావు, అన్నే అంజిబాబు జాస్తి వీరబాబు , టీడీపీ మహిళా నేతలు జాస్తి రేణుక, అన్నే భారత లక్ష్మీ , రాజ్యశ్రీ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి కొల్లిపర బాబీ, కొడాలి కోటేశ్వరావు, సురేష్, వీరంకిలాకులలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, పమిడిముక్కల సర్పంచ్ ముళ్ళపూడి సునీత, కొల్లూరు బాబ్జి మైనేని వెంకట నరేంద్ర తదితరులు పూలమాల వేసి నివాళుర్పించారు. అలాగే ఎండిఒ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామరాజు పిఓపిఆర్డి డి వెంకటేశ్వరరావు, చొరగుడి గ్రామంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి పూలమాలలు వేసి నివాళుర్పించారు.హనుమంతపురంలో రాజులపాటి రామాంజనేయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకి పాడులో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య, సీహెచ్సీ చైర్మన్ బోయిన రోహిణి కుమారి, గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టూరినాగేశ్వరరావు, సీనియర్ నేత యలమంచిలి కిషోర్ బాబు, మాజీ సర్పంచ్ బండి నాంచారయ్య, సీనియర్ నేతలు అన్నే రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని కవుతరం , డోకిపర్రు గుడ్లవల్లేరు, వడ్లమన్నాడు పలు గ్రామల్లో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డోకిపర్రు గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరమాచనేని శివప్రసాద్, గ్రామ సర్పంచ్ గోసాల జ్యోతి యూనిట్ ఇంచార్జ్ మురళీకష్ణ , చింతపల్లి శివాజీ రెడ్డి వీరమాచనేని నాగ జయరాం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండల కేంద్రంలో గల తారకరామ వనంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్రబాబు, ఎంపిటిసి సభ్యులు దాసరి వెంకట బాపినీడు, నీటి సంఘం అధ్యక్షులు దాసరి శ్రీక్రష్ణ, దాసరి రంగారావు, లంకపల్లి, ముక్కపాడు, గారపాడు, ఉంగుటూరు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్
కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : దేశ స్థాయిలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు కె దక్కుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ కొనియాడారు. బుధవారం కష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్ టి రామారావు జయంతి నిర్వహించి మాట్లాడారు. డైరెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష ఆర్థిక గణాంకాధికారి రతన్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు ప్రధాన సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి, గోపి నాగబాబు, ఎన్ఎ బేగ్, కట్ట మునేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకటరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు వేసి భారీ కేకును కట్ చేశారు. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మట్టి శ్రీనివాసరావు, అన్నపరెడ్డి వెంకటస్వామి, పోషడపు రచన గోపాల్, రాజనాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కు ర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో శ్రీనివాస్ సోదరుడు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది విక్కు ర్తి రామకృష్ణ లతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. బర్మా శ్రీనివాసరావు రేపల్లె ముసలయ్య భూపతి నాంచారయ్య రేపల్లె ఈశ్వరరావు బొప్పన రమణ పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండి కనకదుర్గ వేడకలు నిర్వహించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు తదితరులు పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. **ఎన్‌టిఆర్ స్టేడియం ఆధ్వర్యంలో :** ఎన్‌టిఆర్ స్టేడియం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కమిటి సభ్యులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జయంతి కేక్ కట్ చేశారు. జాయింట్ సెక్రటరీ, కిలారపు రంగప్రసాద్, కమిటి సభ్యులు మాగంటి వీరభద్రరావు, లంకదాసరి ప్రసాదరావు, గుండిమడ వెంకట రాఘవేంద్రరావు, పర్వతనేని ఆనంద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పామర్రు:** పామర్రులోని నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, అల్లంశెట్టి అంజిబాబు, ఇస్మాయిల్, ఎల్ఐసి రాజు, ఆదిశేషు తదితరులు పూలమాల వేసి నివాళుర్పించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే పలు డివిజన్లో టిడిపి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.**ప్రజాశక్తి కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్లో, మేరక గౌడపాలెం గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు.మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జంక్షన్‌లో నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

గుడివాడలో...

అవనిగడ్డ మండలంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

దాసరి వెంకట బాలవర్ధనరావు ఆధ్వర్యంలో...

చల్లపల్లిలో...

నందివాడ మండలంలో...

యోగాంధ్రపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- నందివాడ : యోగా సాధనతోనే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని ఎంపీడీవో పి మల్లేశ్వరి అన్నారు. యోగాంధ్ర -2025లో భాగంగా యోగా విద్యపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం నందివాడ మండలం కొండపల్లి కన్వెన్షన్ లో విలేజ్ లెవెల్ ట్రైనర్స్‌కు ఎంపీడీవో ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులతో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 11 నుండి 12 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేయ్య ఆదాం, సర్పంచ్ రత్నకుమారి, ఏవో కోటేశ్వరరావు, ట్రైనర్స్ శ్రీనివాసరావు, అనిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో మెయిన్ రోడ్డుపై బుధవారం యోగాపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద యోగా కార్యక్రమం నిర్వహించారు. కంకిపాడు సర్పంచ్ బాకీ రమణ, ఈడుపుగల్లు పందిపాటి ఇందిర పాటు అధికారులు, నేతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి అంటూ నినాదాలు చేస్తూ బుధవారం ఉయ్యూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగాంధ్ర మండల కమిటీ, ఏజీ అండ్ ఎస్ జి కళాశాల వాకర్స్ అసోసియేషన్, ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి యోగాపై అవగాహన కల్పించారు. ఎం పీడీవో శేషగిరిరావు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వీరేశలింగంకు ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : ఆశాస్త్రీయభావాలు, మూఢ నమ్మకాలు, ప్రబలంగా ఉన్న కాలంలో తన కలంతోను, గళంతోను వాటిపై దండెత్తి పోరాడిన యోధుడు టంగుటూరు వీరేశ లింగమని పలువురు వాఖ్యానించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో వీరేశలింగం 106వ వర్ధంతి సభను సంఘ అధ్యక్షులు లంకా సురేంద్ర అధ్యక్షత నిర్వహించారు. కవయిత్రి, ఉపాధ్యాయురాలు, పి.వి.వి.ఎన్. రాజకుమారి వీరేశలింగం చిత్రపటానికి పూమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఉపాధ్మాయులు కె.గాందీబాబు, వి.జి ఆంజనేయులు, మాజీ పాత్రికేయులు బి.రాధకృష్ణలు వీరేశలింగం చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు సత్యనారాయణ, మాల్యాద్రి, ఏఐటియుసి నాయకులు కె.సురేష్, వై కోటేశ్వరావు, జి.పీటర్, రాజకుమారి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కడప మహానాడులో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ ను పొగడ్తలుతో ముంచెత్తి, ఎన్ని దండలు వేసినా ఎన్ని దండాలు పెట్టినా ఎన్టీఆర్ ఆత్మ కు శాంతి చేకూరదని ముస్లింల సంక్షేమ సంఘం అధ్యక్షులు, మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ సకద్దీన్ ఖురేషి ఆక్షేపించారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆయన పెట్టిన పార్టీ ని లాక్కొని ఆయన్ని పదవీచ్యుతుడ్ని చేసి వెన్నుపోటు పొడిచిన వారే నేడు కీర్తించడం చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవడంలా ఉందన్నారు. ఎన్టీఆర్ పేద బడుగు బలహీన వర్గాల కోసం టీడీపీ స్థాపిస్తే పేద బడుగులను మైనరిటీ లను రాజకీయంగా అణగ తొక్కిన ఘనుడు చంద్రబాబు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన టీడీపీ ఎన్టీఆర్ ది అయితే, ప్రజలను మోసం చేస్తున్న టీడీపీ చంద్రబాబు దన్నారు. దాదాపు 12నెలలు అవుతున్నా ఇంతవరకు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక తెలుగు పండుగ పేరుతొ మహానాడు జరుపుకుంటున్న తెలుగుదేశం నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.

32 వారాల శిశువుకు అరుదైన చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అరుదైన లోపంతో పుట్టిన 32 వారాల శిశువుకు నగరంలోని అంకురా హాస్పిటల్‌లో పూర్తి స్థాయి చికిత్స అందించినట్లు నియోనటాలజీ నిపుణులు డాక్టర్ రాజా అశోక్, డాక్టర్ ఇందుశ్రీ, డాక్టర్ శ్రీముఖి తెలిపారు. నగరంలోని హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 వారాలకి 1.6 కిలోల బరువుతో కంజెనిటల్ డయాఫ్రాగ్మాటిక్ హెర్నియా అనే ఒక అరుదైన ప్రాణాంతక స్థితిలో జన్మించిన ఒక శిశువుకు చికిత్స అందించినట్లు తెలిపారు. ఈ వ్యాధి ముందస్తు జననం, తక్కువ బరువుతో పుట్టిన శిశువుల్లో మరణ ప్రమాదం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అయినప్పటికీ అంకురా హాస్పిటల్‌లో వైద్య బృందం సమర్థవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు. తొలుత చికిత్స అందించి తరువాత అవసరమైన మేరకు శాస్త్ర చికిత్స చేసి

ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, విద్యా సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

1న ఎల్‌విపిఇఐ వైటాథాన్ రన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జూన్ ఒకటో తేదీన విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు వద్ద వైటాథాన్ రన్ నిర్వహించనున్నట్టు ఎల్‌విపి ఇఐ కోడి వెంకటాద్రి చౌదరి క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసువాకపూర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం వైటాథాన్ రన్‌ టీ షర్టును కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. అనసువా మాట్లాడుతూ పిల్లలలో రెటినో బ్లాస్టోమా (కంటి కేన్సర్)పై అవగాహన కోసం వైటాథాన్ రన్ నిర్వహిస్తున్నామన్నారు. రన్ నాల్గో ఎడిషన్‌ను జరుపుతున్నట్టు చెప్పారు. కోసం టీ షర్టును ఆవిష్కరించారు. పిల్లలలో రెటినో బ్లాస్టోమా (కంటి కేన్సర్)ను ప్రారంభంలో గుర్తించడం, దాని చికిత్స కోసం నిధుల గురించి అవగాహన పెంచడానికి ఎల్‌విపిఇఐ జూన్ 11 నుంచి 17 మధ్య ప్రపంచ రెటినో బ్లాస్టోమా అవేర్‌నెస్ వీక్ జ్ఞాపకార్థం జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం 2018 లో హైదరాబాద్‌లో ప్రారంభమైందని, అప్పటి నుండి ఎల్‌విపిఇఐ విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ కేంద్రాలకు విస్తరించిందన్నారు. ఈ రన్‌లో పాల్గొనేవారు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 92472 43377 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు.

30, 31 తేదీల్లో జాబ్ మేళాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ శనివారం విజయవాడ కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వికాస పిడి కె.లచ్చారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జాబ్ డ్రైవ్‌లో దాదాపు 10 ప్రముఖ కంపెనీలు 200 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయన్నారు. శాండ్‌స్పేస్ టెక్నాలజీస్‌లో సాఫ్ట్‌వేర్ డెవలపర్, హెచ్1 హెచ్‌ఆర్‌లో కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, డేటా వ్యాలీ కంపెనీలో ట్రైనర్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ముత్తూట్ ఫైనాన్స్‌లో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్, రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, వరుణ్‌మోటార్స్ కంపెనీలో సర్వీస్ అడ్వయిజర్లు, టెక్నీషియన్లు, అడ్మిషన్ యారో అండ్ అకడమిక్ ఓవరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కౌన్సిలర్లు, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్‌లో సేల్స్ అండ్ లోన్స్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో బిజినెస్ ఎగ్జిక్యూటివ్, రిలేషన్‌షిప్ మేనేజర్, ఫాక్స్‌కాన్ కంపెనీలో ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎస్‌ఎస్‌సి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని, వీరికి ఉద్యోగాలనుబట్టి నెలకు రూ.12 వేలు నుంచి రూ. 40 వేల వరకు జీతం, భోజన, వసతి, రవాణా సౌకర్యాలు ఉంటాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీన ఎన్‌టీఆర్ వికాస కార్యాలయం, కలెక్టరేట్, విజయవాడలో ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్లు జెరాక్సులతో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 98494 65427 నంబరులో సంప్రదించాలని పీడీ లచ్చారావు సూచించారు.

30న ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ - సీడాప్ సంయుక్త అధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గానూ 30న విజయవాడలోని కెబిఎన్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వై.సత్యబ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో సంయుక్తంగా తెలిపారు. ఈ జాబ్‌మేళాలో, 12 ప్రముఖ కంపెనీ వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీల్లో గల ఉద్యోగాలకు పదో తరగతి, ఐటిఐ, డిప్లమా, ఇంటర్మీడియట్, ఎనీ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకి సుమారు రూ.12,000 నుండి రూ.35,000ల వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలున్నాయని అన్నారు. మే 30న నిర్వహించబోయే ఈ జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jobmela-naipunyam లింక్‌లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమెలతో లేదా బయోడేటా ఫోరమ్‌లతో పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 9700092606 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

జగ్గయ్యపేటలో యోగాలో పాల్గొన్న ఆశాలు

యోగా శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయములో యోగా మాస్టర్ ట్రైనర్ కె.అశ్విని ఆద్వర్యంలో మండలములో ఏఎన్‌ఎం, ఆశా వర్కర్స్ లకు యోగా క్లాసులు నిర్వహించారు. యోగా మాస్టర్ ట్రైనర్ కె.అశ్విని వివిధ రకముల ఆసనాలు నేర్పించారు.

వత్సవాయి : నిత్యం యోగ సాధన తో అనేక వ్యాధులు నయం చేసుకోవచ్చని కొనకంచిఆయుర్వేద ఆస్పత్రి వైద్య అధికారిని కే వాణి అన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని కొనకంచి గ్రామంలో ఆంధ్ర మహోత్సవంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం చేపట్టారు అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు ఎంపీడీవో జి శ్రీను, డాక్టర్ దుర్గ మల్లేశ్వరరావు, ఎంఈఓ రవీంద్ర నాయక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిద్ధారెడ్డి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆహార పంపిణీ వ్యాను ప్రారంభిస్తున్న అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ దామోదర

మలబార్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని, పేదలకు తగిన విధంగా సహకారం అందించాలని మలబార్ గోల్డ్ సంస్థ షోరూం ఇన్చార్జి నిఖిల్ చంద్రన్ అన్నారు. ఎం.జి.రోడ్డు లోని మలబార్ గోల్డ్ షోరూం వద్ద పేదలకు ఆహార పదార్థాలు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మలబార్ గోల్డ్ డైమండ్స్ మాతృ సంస్థ మలబార్ గ్రూప్ తమ సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025- 26 సంవత్సరానికి గానూ రూ.150 కోట్లు కేటాయించిందన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య ఆకలి తీర్చడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తన సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాన సామాజిక సేవ కార్యక్రమం 'ది హంగర్ ఫ్రీ వరల్డ్ కింద, భారతదేశం , జాంబియా దేశాల్లోని నిరుపేదలకు, ప్రతిరోజు 70,000 భోజనాలు పంపిణీ చేయడానికి మలబార్ గ్రూప్ నిర్ణయించిందన్నారు. 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు అందించనున్నట్లు తెలిపారు. విజయవాడ షోరూమ్ నుండి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ దామోదర ఆహారాన్ని పంపిణీ వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం : స్కూల్ డైరెక్టర్ కార్తికేయ

నందిగామలో ఏకైక సిబిఎస్ఇ పాఠశాల కాకతీయ ఇఎంహెచ్ఎస్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో ఉత్తమ ఫలితాల సాధనలో కాకతీయ ఇఎంహెచ్ఎస్ సిబిఎస్ఇ పాఠశాల దూసుకుపోతుందని డైరెక్టర్ కాపా కార్తికేయ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నందిగామ పట్టణంలో ఏకైక సిబిఎస్‌సి గుర్తింపు కలిగిన పాఠశాల కాకతీయ అని పేర్కొన్నారు. లిమిటెడ్ సీట్స్ కలవని, తక్షణమే అడ్మిషన్స్ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి నర్సరీ నుండి పదో తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం చదువులో మాత్రమే కాకుండా, సిబిఎస్ఇ ఆశించడం, ఆలోచించడం, ప్రశ్నించడం, రాణించడం, నేర్చుకోవాలని కోరుకున్నట్లైతే దానికి సమాధానం కాకతీయ సిబిఎస్ఇ మాత్రమేనని వివరించారు. పాఠశాల విద్యార్థులు విజయానికి దోహదపడే అత్యంత ఉన్నతమైన అర్హతలు, తగిన శిక్షణ పొందిన వివిధ రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయులతో బోధిస్తున్నట్లు తెలిపారు. నిజ జీవితానికి అనుసంధానమైన క్రియాశీల శిక్షణా పద్ధతుల్లో కూడిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020కి అనుగుణమైన పార్టీప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. ఇంట్రాక్టివ్ లెర్నింగ్ కోసం ఆధునిక డిజిటల్ సాంకేతులతో పూర్తిగా ఎయిర్ కండిషన్ తరగతులు నెలకొల్పినట్లు తెలిపారు. 2000కు పైగా పుస్తకాలతో కూడిన విస్తృత గ్రంథాలయం ఉందని, ఈ గ్రంథాలయం

విద్యార్థుల కల్పనా శక్తికి సృజనాత్మకత పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థుల శారీరిక దృఢత్వం, మానసిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని స్విమ్మింగ్ పూల్, బాక్స్ క్రికెట్ గ్రౌండ్, స్కేటింగ్, బాస్కెట్ బాల్ కోర్టు వంటి ఆధునిక అవుట్ డోర్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ప్రయోగాత్మక అన్వేషణ కోసం పూర్తి సదుపాయాలతో కూడిన కంప్యూటర్, సైన్స్ ప్రయోగశాలలో ఉన్నాయని పాఠశాల యాప్ ద్వారా విద్యార్థుల పురోగతి, పాఠశాల కార్యక్రమాలపై తల్లిదండ్రులతో నిరంతరం సమాచారం అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నిరుపేదలైన వృద్ధులకు రెడ్డిగూడెం ఫ్రెండ్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రేమవిందు ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లా, చాట్రాయి మండలానికి చెందిన శీర్ణం చెన్నకేశవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులచే వృద్ధులకు, చిన్న పిల్లలకు రుచికరమైన ఆహారం అందించారు. సంస్థ గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ ఇమ్మానుయేలు, కార్యదర్శి సిహెచ్ హన్న, అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపం లోని పాలేటి వొడ్డున గల మఠం శివాల యం పునర్నిర్మాణానికి యాత్రికులు కందిబండ కష్ణమూర్తి, ఆయన కుమారుడు కందిబండ నరసింహారావు, కోడలు సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులకు 25,116 విరాళంగా అందచేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.